

వికారాబాద్ : యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు, స్థానికులు




కులకచర్ల : ముజాహిద్ పూర్ మాడల్ స్కూల్లో యోగా డే ప్రదర్శనలో విద్యార్థులు



బొంరాస్ పేట : ఉన్నత పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు

# యోగాతో ఆరోగ్యం

- పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప
- వికారాబాద్ జిల్లాలో ఘనంగా యోగా డే
- పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు, యువత, విద్యార్థులు, ఉపాధ్యాయులు

పరిగి, జూన్ 21 : యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైన సాధన అని, ఇది ఒత్తిడిని తగ్గించి, రోగ నిరోధక శక్తిని పెంచడంతో పాటు జీర్ణక్రియ, రక్తప్రసరణను మెరుగుపరుస్తుందని పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పరిగిలోని కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జడ్జి నాగుల శిల్ప కార్యక్రమంలో పాల్గొన్న వారితో కలిసి ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. యోగాసనాల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతిరోజు యోగాసనాలు వేయడం అలవర్చుకోవాలని సూచించారు. యోగా దినోత్సవాన్ని పరిగి సబ్ జైలులో జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఖైదీలు, సిబ్బందితో ఘనంగా నిర్వహించారు. ఖైదీలు, సిబ్బంది ప్రతిరోజు ఉదయం సాయంత్రం యోగాసనాలు సాధన చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమాల్లో యోగా గురువు కిష్టయ్య, న్యాయవాదులు లింగం, ఆనంద్‌గౌడ్, నరేందర్ యాదవ్, రాంచందర్, గౌస్‌పాషా, ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ పరిగి శాఖ సభ్యులు ఆకారపు రాజు, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పరిగి : ఆసనాలు వేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప

### వికారాబాద్‌లో..

**వికారాబాద్ :** ప్రతి ఒక్కరూ యోగా చేసి ఆరోగ్యంగా జీవించాలని దిశ కమిటీ సభ్యుడు వడ్ల నందు తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో భాస్కర యోగి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ భాస్కర్ యోగిని వడ్ల నందు సన్మానించారు.

### అప్పాయిపల్లిలో..

**కొడంగల్ :** యోగాతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో ఉషశ్రీ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అప్పాయిపల్లి పంచాయతీ పరిధిలోని రామస్వామి చెరువు సమీపంలో ఉపాధి కూలీలతో యోగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. యోగాతో మానసిక ప్రశాంతత, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీవో రాములు, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీకుమారి, లావణ్య, రేఖ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, యువకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల్లో..

**బొంరాస్‌పేట :** బొంరాస్‌పేట, దుద్యాల మండలాల పరిధిలో యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులతో ఆసనాలు వేయించారు. అనంతరం యోగా చేస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. బొంరాస్‌పేట, దుద్యాల ఉన్నత పాఠశాలలు, టేకులగడ్డ, ఎనికేపల్లి ఏర్పుమల్ల, నాందాపూర్, చౌదర్పల్లి పాఠశాలలో యోగా వేడుకలను పాఠశాలల హెచ్‌ఎంల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, గోపాల్, మల్లయ్య, చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు కిషన్, జ్యోతి, ప్రశాంత్ అంగన్‌వాడీ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

### ముజాహిద్‌పూర్‌లో..

**కులకచర్ల :** మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముజాహిద్‌పూర్‌లో ఉన్న మాడల్ స్కూల్‌లో విద్యార్థులు యోగా ప్రదర్శన నిర్వహించారు. కులకచర్ల కేజీబీవీలో ఎస్‌వో దేవి ఆధ్వర్యంలో యోగా చేశారు. పీరంపల్లి, అంతారం, కులకచర్ల, గ్రామాలతోపాటు వివిధ పాఠశాలల్లో విద్యార్థులతో యోగాసానలు వేయించారు.

### పట్లూర్‌లో..

**మర్పల్లి :** మండల పరిధిలోని పాఠశాలల్లో యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ఆసనాలు వేయించారు. పట్లూర్ పీహెచ్‌సీ సూపర్‌వైజర్ అమరేశ్వరి ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్ధేశ్వర్, పవన్ కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ దీప, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అంగడి చిట్టెంపల్లిలో..

**పూడూరు :** యోగాతో మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఎదుగుదల ఉంటుందని ఎంఈవో సాయి రెడ్డి పేర్కొన్నారు. పూడూరు మండల పరిధిలోని అంగడి చిట్టెంపల్లి, కంకల్, పూడూర్, చన్ గోముల్ ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులతో యోగాసానాలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువు, క్రీడలతో పాటు యోగా చేయాలన్నారు. కార్యక్రమాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### నవాబుపేటలో..

**నవాబుపేట :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వారితో యోగాసనాలు వేయించారు. యోగా చేస్తే కలిగే ప్రయోజనాలను ఆసనాలతో చూపించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులతో ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో ఎస్‌వో శ్రీలత, వైద్య సిబ్బంది బూల్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కుక్కిందలో..

**ధారూరు :** దైనందిన జీవితంలో యోగ అంతర్భాగం కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కుక్కింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగాసనాలు చేశారు. మండల పరిధిలోని అంతారం ప్రాథమిక పాఠశాల, గడ్డమీది గంగారం ప్రాథమికోన్నత పాఠశాల, తదితర పాఠశాలలో విద్యార్థులతో యోగాసానాలు వేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, గుణవంత్ రెడ్డి, జగదీశ్వర్, శివప్రసాద్, సంతోశ్, మల్లికార్జున్, దోమ కమల్ రెడ్డి, నర్సింహులు, రవి, ఉదయ్, రాజేందర్, రాజశేఖర్, సుజాత, మ ల్లప్ప, వెంకటయ్య, అంతారం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం నరేందర్, ఉపాధ్యాయుడు సంతోశ్‌కుమార్, గడ్డమీద గంగారం పాఠశాల ఉపాధ్యాయులు నర్సింహులు, ఇందిర, లక్ష్మి, అంజిరెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

### ఉల్లాసంగా... ఉత్సాహంగా..

**తాండూరు :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం తాండూరు నియోజకవర్గం వ్యాప్తంగా ఉల్లాసంగా... ఉత్సాహంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలతో పాటు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాల నేతలు, ప్రజలు చేసిన ఆసనాలు, విన్యాసాలు అందరినీ అబ్బురపరిచాయి.



మర్పల్లి : బుచన్‌పల్లిలో యోగా చేస్తున్న విద్యార్థులు



నవాబుపేట : విద్యార్థినులతో ఆసనాలు వేయిస్తున్న ఉపాధ్యాయులు



దోమ : మెట్టుగడ్డ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో యోగాసనాలు వేయిస్తున్న హెచ్‌ఎం సత్యనారాయణ



కొడంగల్ : ఉపాధి కూలీలతో కలిసి యోగా నిర్వహిస్తున్న ఎంపీడీవో ఉషశ్రీ

### మెట్టుగడ్డ తండాలో..

**దోమ :** యోగా మానవులకు మానసికోల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అన్నారు. శనివారం దోమ మండల పరిధిలోని మెట్టుగడ్డ తండా ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం సత్యనారాయణ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థుల చేత యోగాసనాలు వేయించి అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయుడు రాకేష్ అంగన్వాడి టీచర్ సునీత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పూడూరు : అంగడి చిట్టెంపల్లిలో..



కుక్కిందా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..



తాండూరు: సామూహిక యోగా చేస్తున్న నేతలు

## జయశంకర్ సార్‌కు ఘన నివాళి

తాండూరు, జూన్ 21: తెలంగాణ ఉద్యమ సైద్ధాంతిక పునాదిని ఏర్పర్చిన దార్శనికుడు, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సారు వర్ధంతిని పురస్కరించుకొని శనివారం తాండూరు నియోజకవర్గంలోని తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లో తెలంగాణ ఉద్యమకారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు, ప్రజా సంఘాల ప్రతినిధులు జయశంకర్ సార్‌కు సలాం చేస్తూ నివాళులర్పించారు. తాండూరు పట్టణంలోని జయశంకర్ విగ్రహానికి స్థానిక నేతలు, ఉద్యమకారులు పార్టీలకతీంగా జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు జయశంకర్ సార్ చేసిన సేవలను కొనియాడారు.



తాండూరు: జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తెలంగాణ ఉద్యమకారులు

### ఎమ్మార్సీలో..

**బొంరాస్ పేట :** తెలంగాణ విదాయవంతుల వేదిక ఆధ్వర్యంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యా వనరుల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ విద్యావంతులు వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, ఎంఈవో హరిలాల్ మాట్లాడారు. జయశంకర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి గౌరారం గోపాల్, జిల్లా కార్యదర్శి పల్లాటి అనిల్ కుమార్, బాకారం మల్లయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### కులకచర్లలో..

**కులకచర్ల :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం కులకచర్ల మండల అధ్యక్షుడు చిన్నయ్య చారి, రాష్ట్ర ఐక్య సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేశ్ ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు విశ్వేంద్రాచారి, వినోద్ చారి, రాఘవేంద్ర చారి, రాజు చారి, రవికుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



బొంరాస్ పేట : జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

## రైతులు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి



రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

ధారూరు, జూన్ 21: మండల పరిధిలోని రైతులు జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం ద్వారా అందించే విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ధారూరు మండల వ్యవసాయ శాఖ అధికారి సూర్యప్రకాశ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ధారూరు పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు సంజీవ్ రాథోడ్, సంతోశ్‌కుమార్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలకు విద్యార్థుల ఎంపిక



చౌడాపూర్ ఉన్నత పాఠశాలలో క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థులతో ఎంఈవో రామచందర్

కులకచర్ల, జూన్ 21: చౌడాపూర్ మండలం నుంచి క్రీడా పాఠశాలకు విద్యార్థులను ఎంపిక చేశామని చౌడాపూర్ ఎంఈవో రామచందర్ తెలిపారు. శనివారం చౌడాపూర్ మండలంలోని వివిధ పాఠశాలకు చెందిన 36మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 10మంది బాలురు, 10 మంది బాలికలు జిల్లా క్రీడా పాఠశాలకు పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో చౌడాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎండీ ఇసాక్, బాలమణి, రాము, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతికి పీఏసీఎస్ కృషి



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య


కులకచర్ల, జూన్ 21 : రైతుల అభ్యున్నతికి పీఏసీఎస్ కృషి చేస్తున్నదని కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. శనివారం పుల్కాచర్ల ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతుల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. కులకచర్ల మండలంలో ఒక రైస్ మిల్, చౌడాపూర్ మండలంలో ఒక రైస్ మిల్, రెండు మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున పెట్రోల్ బంకులు గోదాములను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు అన్ని విధాల సేవలు అందించేందుకు తమ వంతు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో డీఎస్‌వో నాగార్జున, అసిస్టెంట్ రిజిస్టర్ ప్రియాంక, వైస్ చైర్మన్ నాగరాజు, సీఈవో బక్కారెడ్డి, డైరెక్టర్లు కొండయ్య, నర్సింహులు, భీమయ్య, సారా నరసింహులు, కిష్టయ్య ,ఆమ్లా నాయక్, సత్యమ్మ, రత్నమ్మ, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

**దస్తావేజులు పోయినవి**

తేది:21-06-2025

నా క్లయింట్ శ్రీమతి N.స్వప్నకు సంబంధించిన ఇల్లు నెం. 18-211/2/1/B, Sy.No.215/P, Plot No.58, అయ్యప్ప కాలనీ, షాద్‌నగర్‌కు చెందిన రిజిష్టర్ దస్తావేజు నెం.15700/2009 కి లింక్ డాక్యుమెంట్స్ అయిన నెం. 3640/1996, నెం. 3245/2005 షాద్‌నగర్ మేయిన్ రోడ్డులో తేది 05-06-2025 రోజు ప్రయాణంలో పోయినవి. అట్టి దస్తావేజులు ఎంత వెతికిన లభించలేదు. ఆచూకి లభించినచో క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

**B. ANJAIAH.** B.Com., L.L.B (Osm), Advocate & Notary, Appointed by Govt. of T.S, Shadnagar, Rangareddy Dist., Cell:9848376749



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శనివారం శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులు, నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. - ధారూరు, జూన్ 21



తాండూరు మున్సిపాలిటీ కార్యాలయంలో వంద రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన ఫుడ్‌మేళాను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డితో పాటు పలువురు నేతలు, అధికారులు సందర్శించి పరిశీలించారు. యాలాలమండల పరిధిలోని రాస్నం గ్రామంలో శనివారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అసైన్డ్ భూములు సాగు చేసే 12 యూనిట్ల బోర్ డ్రిల్లింగ్ పనులను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ ప్రారంభించారు. అలాగే అగ్గనూరు ఎంపీపీఎస్ పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు మొగులయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. - తాండూరు/యాలాల, జూన్ 21




మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ సమీపంలోని శ్రీదత్త ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పలు కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు నియామకపత్రాలు అందజేస్తున్న కళాశాల చైర్మన్ పాండురంగారెడ్డి, ఆయా కంపెనీల ప్రతినిధులు. - ఇబ్రహీంపట్నం, జూన్ 21

## నేడు స్వేరోస్ జిల్లా కమిటీ ఎన్నిక

పరిగి, జూన్ 21 : స్వేరోస్ జిల్లా కమిటీ ఎన్నిక ఆదివారం పరిగిలో నిర్వహిస్తున్నానమని స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్నాపూర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమా ర్, స్వేరోస్ చీఫ్ కన్వీనర్ బల్గోరి దుర్గ య్య ఆదేశాల మేరకు జిల్లా కమిటీ ని ర్మాణం చేస్తున్నామని పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కమిటీని పరిగిలో రాష్ట్ర నాయకులు లక్నాపూర్ శ్రీ ని వాస్, బోడ వెంకటేశ్ సమక్షంలో ఎన్నుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క సీనియర్ స్వేరోస్ హాజరు కావాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ధారూరు, జూన్ 21 : మండల పరిధిలోని ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా ధారూరు, మున్నూరు, సోమారం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రేపు ఎన్‌డీపీఎస్ వాహనాలకు వేలం

వికారాబాద్, జూన్ 21 : ఎన్‌డీపీఎస్ క్రైమ్‌లో భాగమైన వాహనాలకు కోర్టు తీర్పు ప్రకారం సోమవారం వేలంపాట నిర్వహిస్తున్నామని ఎక్సైజ్ సీఐ రాఘవీణ ఒక ప్రకటనలో తెలిపారు.వేలంపాట వికారాబాద్‌లోని ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలన్నారు.

## ఇస్పాయిపల్లి యువకుడు అదృశ్యం



మురళి(ఫైల్)

కులకచర్ల, జూన్ 21 : యువకుడు అదృశ్యమైన ఘటన కులకచర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై రమేశ్ తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన ఎముకంటి మురళి (29) ఈ నెల 13న హైదరాబాద్‌లో మొబైల్ షాపులో పని చేస్తానని తల్లిదండ్రులకు చెప్పి వెళ్లాడు. సాయంత్రం ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో, బంధువుల దగ్గర, ఇతర ప్రదేశాల దగ్గర వెతికిన ఆచూకీ లభించ లేదు. అదృశ్యమైన మురళి అన్న ఫిర్యాద మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సమాచారం తెలిస్తే 8712670044 నంబర్‌కు పోన్ చేయాలని అన్నారు.

## దాతల సహకారంతో నీటి సమస్య పరిష్కారం



బోరు మోటర్‌ను అందజేసిన దాతలు, ఆగిరెడ్డి, వెంకట్‌రెడ్డి

చేవెళ్ల రూరల్, జూన్ 21 : మండల పరిధిలోని అంతారంలో దాతలు చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి సహకారంతో మంచి నీటి సమస్యకు పరిష్కారం లభించడం అభినందనీయమని చేవెళ్ల తహసీల్దార్, గ్రామ ప్రత్యేక అధికారి కృష్ణయ్య అన్నారు. అంతారంలో కొన్ని రోజుల నుంచి తాగునీటి సమస్యతో ప్రజలు సతమతమయ్యారు. విషయం తెలుసుకున్న దాతలు స్పందించి రూ.లక్ష సొంత నిధులు వెచ్చించి గ్రామంలోని బోరులోకి కొత్త మోటర్ అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణయ్య వారికి ప్రత్యేకం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నామ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ భీమయ్య, కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్ బాబు, చాకలి సుధాకర్, సత్యనారాయణ, పాషా, అనంతయ్య, తరుణ్, ప్రవీణ్, మాణిక్యం, నాగేష్, మణికంఠ, వీరాంజనేయులు, సిరాజ్, హరి, అనిల్, రామస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

కడ్తాల్, జూన్ 21: మండల కేంద్రానికి చెందిన నార్లకంటి మల్లేశ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. శనివారం కడ్తాల్‌లో మృతుడి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లేశ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో యాదయ్య, కృష్ణయ్య, మల్లేశ్, వెంకటేశ్, రాములు, లక్ష్మీనారాయణ, రామచంద్రయ్య, రాజు, శ్రీశైలం, ఎల్లయ్య, శేఖర్, సత్తయ్య, దశరథం, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.